## అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్టు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 357 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 20 డిసెంబర్ 2025




# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

### 74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం

### రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి

**హైదరాబాద్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... మిగతా2లో...

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

### అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు



**నాగర్‌కర్నూలు,19(పీసీడబ్ల్యూ న్యూస్):**భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ మిగతా2లో...

## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

- సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్
- ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా



**న్యూఢిల్లీ,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా మిగతా2లో...



## క్రిస్మస్ వేడుకలకు సిఎంకు ఆహ్వానం


**హైదరాబాద్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి అజారుద్దీన్, క్రిస్టియన్ మైనారిటీ నేతలు కలిసారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అజారుద్దీన్, క్రిస్టియన్ మైనారిటీ నేతలు ఆహ్వానం అందించారు. ఏటా ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తోంది. మైనార్టీ శాఖ దీనిని చేపట్టింది.

## ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

### సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి

### వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం

### పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము




**హైదరాబాద్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్ల కు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత మిగతా2లో...

## పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

### ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి

- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్



**రాజన్నసిరిసిల్ల,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో

మిగతా2లో...

## మానవ ప్రమేయం లేకుండా పరకామణి లెక్కింపు

### ఏఐతో పాటు, ఆధునిక యంత్రాలు వినియోగం

### టిటిడికి హైకోర్టు కీలక ఆదేశాలు




**అమరావతి,19(పీసీడబ్ల్యూ న్యూస్):** తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టిటిడిని హైకోర్టు ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో మిగతా2లో...

## 41మంది మావోయిస్టుల లొంగుబాటు

### డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్

### లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి

### కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు



**హైదరాబాద్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం..

మిగతా2లో...

## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

■ క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు ■ మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం ■ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభం




## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

● ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి ● షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభంగా, సౌకర్యవంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూలంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

మిగతా2లో...

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పల్లెపల్లెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

**నిజామాబాద్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ - 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి..

తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. 15-20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి.

ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. ఔత్సాహిక దర్శక నిర్మాతలకు సూచించారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకానున్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలినట్లైంది.

# శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

(మొదటి పేజీ తరువాయి)

గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీల ను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# మానవ ప్రమేయం లేకుండా పరకామణి లెక్కింపు

(మొదటి పేజీ తరువాయి)


సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కానుల లెక్కింపు పక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# ప్రజావాణితో సమస్యలకు పరిస్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ




**న్యూఢిల్లీ,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. శుక్రవారం రాత్రి కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. తాజ్ ప్యాలెస్ హోటల్‌లో అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చిందని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సైతం వీరు ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం క్రెడాయ్ నేషనల్ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఎకనామిక్ టైమ్స్ సంస్థ ఆయనకు పురస్కారాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో టీడీపీ ఎంపీలు.. సీఎం చంద్రబాబును ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు కేంద్ర మంత్రులతో ఆయన సమావేశమయ్యారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు పలువురు కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలవుతూ.. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు.

# తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**హన్మకొండ,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో చోరీకి పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి సూమారు ఐదు లక్షల విలువ గల 40 గ్రాముల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత వివరాలను వెల్లడిస్తూ ఆసిఫాబాద్ జిల్లా తాండుర్ మండలం, రేచిని గ్రామం, ప్రస్తుతం హనుమకొండ పరిధిలో నివాసం వుంటున్న సబ్బాని రంజిత్ (24), తాండూర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడి పనిచేస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ జల్సాలకు చేయడంతో తనకు వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోక పోవడంతో నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడుఇందు కోసం నిందితుడు 2020 సంవత్సరంలో మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడటంతో అరెస్టు చేసి జ్కెలుకు తరలించారు. జ్కెలు నుండి విడుదల్కెన నిందితుడు తమ కుటుంబంతో కల్సి గత మూడు సంవత్సరాలు కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ నివాసం వుంటున్నాడు. ఈ నెల 12వ తారీఖున నిందితుడు నివాసం వుంటున్న పరిసరాల్లో నివాసం వుంటున్న దంపతులు ఇంటికి తాళం వేసి సినిమాకి పోయినట్లుగా గుర్తించి ఎవరికి అనుమానం రాకుండా ఆ ఇంటి తాళం పగులగొట్టి బీరువా లోని 40గ్రాముల బంగారు అభరణాలతో పాటు 40వేల రూపాయల నగదు, ఒక సెలఫోన్ చోరీ



చేసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోయాడు. తమ ఇంటిలో దొంగలు పడినట్లుగా గుర్తించిన బాధితులు తమ ఫిర్యాదులు మాత్రం ఇంటిలో 250 గ్రాముల బంగారు అభరణాలు చోరీ జరిగినట్లుగా ఫిర్యాదు ఇవ్వడంతో వేగంగా పోలీసులు క్రైమ్స్ అదనపు డిసిపి బాలస్వామి అదేశాల మేరకు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందు బాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. శుక్రవారం ఉదయం కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలసి కెయూ జంక్షన్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఇదే ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా తాను చోరీ చేసిన బంగారు గాజులు గుర్తించిన పోలీసులు నిందితుడుని విచారించగా తాను చోరీ చేసిన ఇంటిలో కేవలం నాలుగు బంగారు గాజులు, 40 వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ మాత్రమే చోరీ చేసినట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించాడు. దీనితో బాధితుల ఇంటిలో కేవలం 40 గ్రాముల బంగారు




అభరణాలు మాత్రమే చోరీ జరిగినట్లు గుర్తించిన పోలీసులు బాధితుల ఇంటిలో మరో మారు తనీఖీ చేయగా చోరీ అయింది అనుకున్నాం మిగితా బంగారు అభరణాలు బాధితుల ఇంటిలోనే లభ్యం కావడం జరిగింది. ఈ చోరీ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి మాట్లాడుతూ ఇకపై ఎవరైన బాధితులు ఎవరైన చోరీ గురైన సొమ్ము ఎక్కువ మొత్తంలో చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేస్తే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొవడం జరుగుతుందని డిసిపి ప్రజలకు సూచించారు. నిందితుడిని పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన సిసిఎస్, కెయుసి ఇన్స్‌స్పెక్టర్లు రాఘవేందర్, రవి కుమార్, ఫింగర్ ప్రింట్ విభాగం ఇన్స్‌స్పెక్టర్ దేవేందర్, కెయూసి ఎస్.ఐ శ్రీకాంత్, కిరణ్, ఏఏఓ సల్మాన్‌పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేకర్, వంశీ, విశ్వేశ్వర్, ఐటీ కోర్ కానిస్టేబుళ్ళు నగేష్, ప్రవీణ్ లను సెంట్రల్ జోన్ డిసిపి అభినందనలు తెలియజేసారు.

---


### విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై 22న ప్రయోగాత్మకంగా

## మాక్ ఎక్సర్ సైజ్: కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**హన్మకొండ,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):**ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఈ నెల 22వ తేదీన వరంగల్ నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న టేబుల్ టాప్ (మాక్) ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వరదలు, పారిశ్రామిక ప్రమాదాలు, విపత్తులు సంభవించిన సమయాలలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంపొందించేందుకు వీలుగా జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22న అన్ని జిల్లాలలో మాక్ ఎక్సర్ సైజ్ ను నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపధ్యంలో శుక్రవారం హైదరాబాద్ లోని టీ.జీ.ఐ.సి.సి.సి నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఎన్.డీ.ఎం.ఎ మేజర్



సుధీర్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్ సైజ్ చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీ.ఎస్, జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు దిశా నిర్దేశం చేశారు. విపత్తులు సంభవించిన సమయంలో సమర్ధవంతంగా ఎదుర్కొ



నేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని కలెక్టర్ తెలిపారు. కాగా, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద విపత్తుల నిర్వహణపై చేపట్టనున్న మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సుదీర్ఘ సమీక్ష జరిపారు. గతంలో వరంగల్ నగరం భారీ వర్షాల వల్ల జలమయమైందని, వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విపత్తుల నిర్వహణ విషయంలో అప్రమత్త తను పెంపొందించేందుకు ఈ నెల 22న మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహించాలని ఆదేశించిందని అన్నారు. ఇది ప్రయోగాత్మక కార్యక్రమం అయినప్ప టికీ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ ఓ విజయలక్ష్మి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, ఎస్ డి ఆర్ ఎఫ్,పశు సంవర్ధక, పంచాయతీరాజ్, వైద్యారోగం, పోలీస్, మున్సిపల్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

# వేసవిలో పంట పొలాలకు నీరు అందించండి

**- చెరువు మత్తడి కింద పడిన బుంగను పరిశీలిస్తున్న అధికారులు**

**రామసముద్రం చెరువు కట్ట తెగిన ప్రాంతంలో పరిశీలిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కవిత బాలకృష్ణ.**

**మత్తడి బుంగ విషయంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన జర్నలిస్ట్ మనోహర్ స్వామి**





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తురు గ్రామపంచాయతీలో గల రామసముద్రం చెరువు మత్తడి కింద పడిన బుంగ మరమ్మత్తులు చేయించాలని సంవత్సరం కాలం క్రితమే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్రెడ్డి ల దృష్టికి పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి తీసుకువెళ్లడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యశస్వి రెడ్డి రైతులకు ఇబ్బంది పడకుండా మరమ్మతులు నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు . ఆ సమయంలో చెరువు కట్ట ఎగువ ప్రాంతం నుండి వెళ్లేందుకు దారి లేకపోవడంతో అప్పటి ఆర్డిఓ, ఎమ్మార్వోలు వేను తిరిగి వచ్చారు. అప్పటినుండి ఇప్పటివరకు ఏ అధికారి కూడా పరిశీలనకు వెళ్లలేదు. ఇలా అయితే నీరు వృధాగా పోవడంతో వేసవిలో వేసుకునే పంటలకు నీరు అందదు అని ఉద్దేశంతో గ్రామస్తులు మరోసారి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పానుకూలంగా స్పందించిన అధికారులు శుక్రవారం చెరువు కట్ట తెగిన ప్రాంతాన్ని సందర్శించేందుకు గుర్తురు గ్రామ సర్పంచ్ అభ్యర్థి విసంపల్లి కవిత బాలకృష్ణ కూడా అధికారులతో వెళ్లారు. అనంతరం చెరువు ముత్తడి కింద పడిన బుంగను పరిశీలించారు. యాసంగి పంట కొరకు రైతులకు నీళ్లు ఇవ్వాలని చెరువుకు ఏర్పడిన మరమ్మతులను వెంటనే చేసే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పనులు పూర్తి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి కవితా బాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని స్వాతి వెంకన్న, మాజీ వార్డు సభ్యులు గుర్రం ఉప్పలయ్య కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పుల సాగర్ పిట్టల చింటూ చింత రామపిట్టల చింటూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూతురు వెంకట్ రెడ్డి అశోక్ పాల్గొన్నారు.

---

## సర్పంచుల పాత్ర కీలకం: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ (స్వతంత్ర) కొంకటి రవితోపాటు వార్డు సభ్యులు గాజుల మహేందర్, కుక్కల రాజమ్మ, రెడ్డి భారతి, మాతంగి వేణు తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో సర్పంచులు భేషజాలకు పోకుండా వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరికల ద్వారా వారంతా కాంగ్రెస్ కుటుంబంలో సభ్యులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. నూతన సర్పంచులు గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జట్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కుర్ర ఓదెలు, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, గట్టు తిరుపతి, బండారు తిరుపతి, గొట్టె మధు, మధుకర్, గాజుల మహేశ్, రాయిని రమేశ్, జనగాం రాజయ్య పాల్గొన్నారు.

# గెలిచినా, ఓడినా ప్రజలకు అందుబాటులో ఉండాలి....

**● తిమ్మాపూర్ బీజేపీ మండల ఎన్నికల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి**





**తిమ్మాపూర్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గెలిచిన వారైనా, ఓడిపోయిన వారైనా ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానిక సంస్థల బీజేపీ మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అధ్యక్షతన శుక్రవారం కొత్తపల్లి లో సమీక్ష నిర్వహించారు.రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా పిస్క సౌజన్య కిషోర్, ఉప సర్పంచ్ అందె శేఖర్, వార్డు సభ్యులు ఉప్పులేటి ప్రవీణ్, గుంటుక లత, వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, గొల్లపల్లి వార్డు సభ్యులు మారం శివాణి, పోరండ్ల వార్డు సభ్యులు నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, మల్లాపూర్ వార్డు సభ్యులు తాళ్లపల్లి నందకిశోర్, గొల్లన అనిల్, బాలయ్యపల్లి వార్డు సభ్యులు జాడి రాజు లకు మండల పార్టీ పక్షాన శాలువాలతో సన్మానం చేసారు.ఓటమిపాలైన వారి కష్ట సుఖాలు తెలుసుకొని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కలిపించినట్లు మండల అధ్యక్షులు తెలిపారు. ప్రతీ గ్రామం లోని బూత్ ల వారిగా పార్టీ ని పటిష్టం చేసుకొని ఓటు ను పొందాలని అన్నారు. ప్రతీ గ్రామం లో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోదీ ఇస్తున్నవేనని వాటిని అత్యధికంగా తీసుకురావడానికి స్థానిక ఎంపీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా నాయకులు వేల్పుల రవీందర్,కొయ్యడ శ్రీనివాస్,బుర్ర శ్రీనివాస్, వేల్పుల ఓదయ్య, రామిడి మహేందర్ రెడ్డి, తక్కిటి దేవేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవి ఒక వరం ప్రజల మన్నలను పొందండి: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు







**సత్తుపల్లి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వపరంగా ఏ సహాయం కావాలన్నా మీకు నేను అండగా ఉంటానని సర్పంచుల అభినందన సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. శుక్రవారం సర్పంచుల అభినందన సభలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూపదవి ఒక వరం ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించారని వారి ఆకాంక్షకు అనుగుణంగా పని చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. సత్తుపల్లి మండల పరిధిలోని పాకల గూడెం తన వ్యవసాయ క్షేత్రంలో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను మంత్రి తుమ్మల ఘనంగా సన్మానించారు. మీ గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వపరంగా ఎలాంటి నిధులు కావాలన్నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ముందు ఉండాలని అది తన ఆకాంక్ష కోరిక అని మంత్రి తుమ్మల తెలిపారు. ప్రజల మనలను పొందుతే సుదీర్ఘకాలం రాజకీయాల్లో మనుగడ ఉంటుందని అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో పాటు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పెరికను సన్మానించిన ధూపాటి





**తల్లాడ, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ను శుక్రవారం మాజీ వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధూపాటి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచి నాగేశ్వరావు మాట్లాడుతూఅత్యధిక మెజారిటీ ఇచ్చిన తల్లాడ ప్రజలకు ధన్యవాదాలు తెలిపినారు. తల్లాడ పట్టణ కేంద్రంలో టీడీపి మండల నాయకులు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు నివాస గృహములో మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ గా గెలిచిన పెరిక నాగేశ్వరరావు (చిన్నబ్బాయి) ను వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు.మందపాటి వెంకట్రాజు, కృష్ణంరాజు, ఉండి కోటి సూర్యం రాజు, పెరిక కిట్టు, కొమ్మినేని సత్యనారాయణ, గుండ్ల వేంకటి, ఇజ్జగని గోవింద రావు, బొడ్డు నరసింహా రావు, ఉండి శ్రీనివాస రాజు, తదితరులు పాల్గోన్నారు.

# ముచ్చవరం, రాళ్ల బంజర్ సర్పంచులను సత్కరించిన పసుమర్తి





**కల్లూరు, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**తెలంగాణ రాష్ట్రం మూడో విడత స్థానిక సంస్థలు పంచాయతీ ఎన్నికలలో మండలంలోని ముచ్చవరం, రాళ్ల బంజర్ గ్రామ సర్పంచ్ లు శీలం కోటమ్మ, భూక్య రవీంద్రబాబు లను ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు శుక్రవారం శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు మనలను గెలిపించాలని ఆ పథకాలు గ్రామాలలో ఉన్న ప్రతి పేదవానికి చేరే విధంగా సర్పంచులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచులుగా విజయ దుందభి మోగించడంతో వారితో పాటు వార్డు మెంబర్లుగా గెలిచిన అభ్యర్ధులను అభినందిస్తూ శాలువాతో సత్కరించినారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు వైకంటి శ్రీను, గంగుల కమలాకర్ రావు, శీలం జమలయ్య, సీనియర్ నాయకులు యాకూబ్ అలీ, కే జయరాజు, కుంచాల గురవయ్య, కృష్ణ, ముచ్చవరం, రాళ్ల బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**• బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

**గంగాధర డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నడుస్తున్న ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అదుతేమైన వైద్య సేవలను అందిస్తున్నాయని, సామాన్య ప్రజలు ప్రసూతి సేవల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వ వైద్యశాలలను ఆశ్రయించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం చొప్పదండి మండలం గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన రాగంపేట గ్రామ వార్డు సభ్యురాలు, యువ న్యాయవాది, శ్రీమతి గసికంటి సోనియా-కుమార్ దంపతులను ఆయన సందర్శించి అభినందించారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి అదుతేమైన జానపద పాటలు రాసిన సోనియా గారు ప్రభుత్వ వైద్యంపై భరోసాతో, ప్రభుత్వ ఆసుపత్రుల నాణ్యమైన ప్రసూతి సేవలను సమాజంలో ప్రచారం కల్పించడానికి ఇక్కడ బాబుకు జన్మనివ్వడం సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. నేడు జిల్లా కలెక్టర్లు,



ఉన్నతాధికారులు సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకుంటూ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నారని, అదే బాటలో విద్యావంతులు, యువత సామాన్యులను ప్రోత్సహించాలని కోరారు.గత ఆరేళ్లలో చొప్పదండి, కరీంనగర్ , హుజురాబాద్ సహా జిల్లాలోని వివిధ ప్రధాన మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సి ఎస్ ఆర్ తదితర నిధులు ద్వారా 15 కోట్ల విలువ చేసే వివిధ పరికరాలు అంబులెన్సులు బెడ్లు కిట్లు అందజేశారని కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులు జిల్లా ఆరోగ్యశాఖకు రావడం ఆనందకరమని జిల్లాలోని వివిధ పరిశ్రమలు దాతలు, నాయకులు కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ఆదర్శంగా ఇదే బాటలో నడుస్తూ ఆసుపత్రులకు సహాయం చేయాలని క




ృషా?రెడ్డి కోరారు అనంతరం గుమ్లాపూర్ ఆరోగ్య కేంద్రంలో నిరంతరం శ్రమిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, సిబ్బందిని ఆయన శాలువాలతో ఘనంగా సత్కరించారు. 24 గంటల పాటు గైనకాలజిస్టులు, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి సంకోచం లేకుండా ప్రజలు చొప్పదండి లేదా గుమ్లాపూర్ కేంద్రాలకు రావాలని వైద్యురాలు శ్రీమతి అరుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్, నాయకులు రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, ఉడుత రాము, గసికంటి విశేష్ మరియు ఆస్పత్రి సిబ్బంది శ్రీమతి శోభ, శ్రీమతి రమ్యశ్రీ, శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి శారద శ్రీమతి కొమురమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి సర్పంచ్లను సన్మానించిన జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు...

**హుజురాబాద్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో గెలిచిన సర్పంచులను శుక్రవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు లు అభినందించి సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ప్రజలంతా బలంగా విశ్వసించడంతోనే మొదటి, రెండో, మూడో విడత ఎన్నికల ఫలితాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారన్నారు. మోడీ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే 2014 లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇన్నేళ్లుగా గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత పది సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలతోనే గ్రామాల ముఖచిత్రం మారిందని తెలిపారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేశాయన్నారు. నాటి కెసిఆర్ సర్కార్ సర్పంచుల జీవితాలతో చెలగాటమాడిందని,



ఎంతోమంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితి బిఆర్ఎస్ పాలనలో నే వచ్చిందన్నారు. సర్పంచులను ఆదుకుంటామని, గ్రామాలను అభివ ృద్ధి చేస్తామని ఊదరగొట్టి, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా గ్రామాల కోసం చేసిందేమీలేదన్నారు. గ్రామాల అభివ ృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా పంచాయతీలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కి దక్కుతుందన్నారు.



గ్రామాల అభివృద్ధి ,పంచాయతీ వ్యవస్థను చక్కదిద్దే ఆలోచన కాంగ్రెస్ కి లేదన్నారు. గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని, ఆ దిశగా బిజెపి సర్పంచ్ లు గెలుపొందిన గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సర్పంచులు రాగం శ్రీనివాస్, వలిగే కళ్యాణి, ఉప్పు మహేష్, దాట్ల వీరస్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, ముషం సంగీత , మంతెన సుమలత, ఉప సర్పంచ్లు దొంతర వీణ రమేష్ యాదవ్, లింగమూర్తి, చెట్ల అనిత, పూరీల కుమార్ మరియు బిజెపి వార్డు మెంబర్లు బిజెపి నాయకులు పుప్పాల రఘు, చిన్న మాధవి నరసింహారాజు, ఆకుల రాజేందర్, వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, గుజ్జ శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, బచ్చు శివన్న, కైలాస కోటి గణేష్, సిరియాల విజయ్, గాండ్ల శ్రీనివాస్, పుల్లూరు ఈశ్వర్, కొల్లూరి రాకేష్, కనబోయిన సమ్మయ్య, ఐలయ్య, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం మహిళా గౌరవానికి భంగం కలిగించిన బిహార్ సీఎంపై చర్యలు తీసుకోవాలి...

**• నగర కాంగ్రెస్ మహిళ ఉపాధ్యక్షురాలు షబానా మహమ్మద్ డిమాండ్...**

**కరీంనగర్,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక ముస్లిం మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించి, మైనారిటీల మనోభావాలను దెబ్బతీశారని కరీంనగర్ నగర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు షబానా మహ్మద్ మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఆమె కరీంనగర్ 3వ టౌన్ పోలీస్ స్టేషన్లో ముఖ్యమంత్రి నితీష్ కుమార్పై ఫిర్యాదు చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఒక మైనారిటీ మహిళ నుండి పత్రాన్ని అందుకుంటున్న క్రమంలో, ఆమె ముఖానికి ఉన్న హిజాబ్ను బలవంతంగా లాగడం అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, మహిళల పట్ల కనీస గౌరవం లేకుండా ప్రవర్తించడం ఆయన అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. ఈ ఘటన కేవలం ఆ మహిళ వ్యక్తిగత గౌరవానికి సంబంధించినది మాత్రమే కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం మహిళల ఆత్మగౌరవాన్ని మరియు మతపరమైన మనోభావాలను కించపరచడమేనని ఆమె ఆవేదన



వ్యక్తం చేశారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వివక్షాపూరిత చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని షబానా మహ్మద్ పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరిపి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసు అధికారులను కోరారు. మహిళల రక్షణ మరియు గౌరవం విషయంలో ఎవరూ చట్టానికి అతీతులు కారని ఆమె స్పష్టం చేశారు. పలువురు మహిళా నేతలు పాల్గొని ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వైఖరికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పికొడదాం...

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**

**గోదావరిఖని,డిసెంబర్19(పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ దాని స్థానంలో ‘విబి-జి రామ్ జి’ పేరుతో తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ ,AIUKS తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు గుమ్మడి వెంకన్న డిమాండ్ చేశారులి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్రం చేస్తున్న చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తెస్తున్న వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్




(విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ చట్టనికి “రాంరాం” పలకనున్నారని అన్నారు. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండును బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. మోడీ ప్రభుత్వం ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి ద్రోహం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనుల పేరుతో 60 రోజుల ఉపాధిని సస్పెండ్ చేసి ఈ పథకాన్ని రైతులకు పోటీగా మారుస్తుందని విమర్శించారు.ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల కోట్లు అదనపు భారం పడనుంది. ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల్లో వున్న రాష్ట్రం ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలదు? మోడీ ప్రభుత్వానికి మద్దతు గా ఉన్న పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రానికి చెందిన అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంటులో దీన్ని వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. CPI ML మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి,పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ AIUKS తెలంగాణ రాష్ట్ర నాయకులు గుమ్మడి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు శంకర్, ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, పుల్లూరి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శానికి అవస్థలు ఎన్నో..?





**పట్టించుకున్న అధికారులే కరువు?**

**ఎవరికి చెప్పుకోవాలి మా బాధలను?**

**కోడిగుడ్లు కోతుల పాలు?**

**అధికారులారా మా బాధలను పట్టించుకోండి**

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఇవి ఆదర్శమే. ఏమీ లాభం అంగట్లో అన్నీ ఉన్న అల్లుని నోట్లో శని అనే సామెతల మారింది ఈ పాఠశాల?. పేరుకే పెద్ద బడి ఇది ఒక రంగుల ప్రపంచం అలా అని బోధనలో వెనుకబడి లేదు. ఉపాధ్యాయుల బోధనలో ఎలాంటి ఇబ్బందులు లేవు. విద్యార్థులు కూడా క్రమశిక్షణ గానే పాటిస్తున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 480 మంది విద్యార్థులు ఉండగా 29 మంది ఉపాధ్యాయులు ఉన్నారు.పాఠశాలలో వసతులు కరువు, మధ్యాహ్న భోజన పథకంలో వంటలు చేసే మహిళలకు ఎన్నో ఇబ్బందులు



వారి బాధలను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంటశాలకు కావలసిన గదిని ఏర్పాటు చేశారు. వంట చేసేందుకు మాత్రం గ్యాస్ మరిచారు. ప్రతినిత్యం కట్టెలు తెచ్చుకోవాలి వంట చేయాలి, వర్షానికి తడవాలి, ఎండకు మాడాలి ఇవి మా బాధలు అంటున్నారు వారు చెట్ల కింద వంటలు, చెట్ల పైన కోతులు. విద్యార్థుల కోసం కోడిగుడ్ల ఉడక పెడితే ఉడక పెట్టడం వరకే మీ పని తర్వాత తినేదంతా మా పని అన్నట్లుగా వంట చేసే మహిళలను బెదిరిస్తే ఏమి చేయలేక వదిలిపెట్టి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మా బాధలను గమనించి అధికారులు వంట వారికి రక్షణ కల్పిస్తూ ఒక షెడ్డు ని ఏర్పాటు చేసి చుట్టూ జాలుని ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు వంట మహిళలు. శుక్రవారం ఈ పాఠశాలను సందర్శించిన పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు మనోహర్ స్వామికి మహిళలు పడుతున్న కష్టాలు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆవేదనలు విన్నవించారు.విద్యార్థినీ, విద్యార్థులు వంట చేసే ప్రాంతానికి వెళ్లి వారు భుజించే భోజనాన్ని తీసుకొని రావాలి. పాఠశాల ఆవరణలో లేదా ఆరు బయట చెట్ల కింద వీరి భోజనం క్రింద కూర్చుని తినాల్సిందే. భోజనం చేసే సమయంలో కోతుల గుంపు వచ్చి బెదిరిస్తుందని ఒక్కోసారి తినే పల్లాలను వదిలి వెళ్లాల్సిన పరిస్థితి వస్తూ అర్ధాకలతో మేం పడుతున్న కష్టాలు చూడండి అంటూ వారి మనసులోని ఆవేదనను వెళ్ళవచ్చారు విద్యార్థులు. భోజనం చేసేందుకు మాకు భోజనం హాల్ కావాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలలంటూ ఏర్పాటు చేసిన ప్రభుత్వం పాఠశాలలో మౌలిక సదుపాయాలను మరిచిపోయారు అనటానికి ఇవి నిదర్శనాలు అంటున్నారు







పరిశీలకులు?. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు గ్రామంలో వారి పేరును నిలబెట్టుకునేందుకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామపంచాయతీలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు పడుతున్న ఈ వ్యవస్థలను గమనించి భోజనశాల, వంట చేసేందుకు హాలును ఏర్పాటు చేస్తే వారి పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందని గ్రామస్తులు కొందరు పేర్కొంటున్నారు. విద్యార్థులు తాగేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ కూడా అందులో లేదు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు దాతలు ఎవరైనా సరే మంచినీరు తాగేందుకు బాటిళ్లను అందజేస్తే వారికి కొంత మేలు కలిగే అవకాశం ఉంది. వారు భోజనాలు చేసేది ఒకచోట మంచినీరు మరోచోట. గుర్తురు గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్ లోని వసతులపై ప్రస్తుతం ఉన్న పాఠశాల ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు వివరణ కోరగా పాఠశాలలో ఉన్న పరిస్థితులను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళామని విన్నవించారు. వంట చేసే వారి దగ్గర సదుపాయాలు సరిగా లేవని గ్రామంలో విపరీతంగా కోతులు ఉండటంతో మహిళలను, విద్యార్థులను బెదిరిస్తూ భోజనం చేసే సమయంలో ఆటంకాలు కలిగిస్తూనే ఉన్నాయని అన్నారు. విద్యార్థులు ఆర్టీసీ బస్సుల విషయంలో అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ పద్మావతిని రెండవ బస్సు ఏర్పాటు చేయాలని కోరుతామని అన్నారు.

## కాటేపల్లి కిరణ్‌ను పరామర్శించిన అంకిరెడ్డి



**కల్లూరు, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణములో ఆర్యవైశ్య జిల్లా నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ఇటీవల అనారోగ్యమునకు గురికాగా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత తెలంగాణ గ్లామర్ స్కూల్ అధినేత ఎస్ కే జానీ మియా శుక్రవారం పరామర్శించినారు. వారు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య విషయములో ఏటువంటి నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా నేడు జరగబోయే తెలంగాణ గ్రామర్ స్కూలు 10 వ వార్షికోత్సవం ఆహ్వానించడం జరిగిందని తెలిపారు.

## ఓబుల్ రావు బంజర సర్పంచ్‌గా మాలోత్ అనురాధ

**- భారీ మెజారిటీతో విజయం**



**కల్లూరు, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిసెంబర్ 17న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధి ఓబుల రావు బంజర గ్రామపంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బానోతు అనురాధ నరసింహ భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ నాపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ప్రకటించారని అందుకు గ్రామ ప్రజలు సహకరించి అఖండ విజయం అందించారని అన్నారు. ఎమ్మెల్యే దంపతులకు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానని అన్నారు.

## డాక్టర్ మట్టా దయానంద్‌ను కలిసిన సర్పంచ్

**సర్పంచ్, ఉపసర్పంచ్‌ను అభినందించిన డాక్టర్ మట్టా**



**కల్లూరు, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధి లక్ష్మీపురం గ్రామ నూతన సర్పంచ్ భూక్య రవీంద్ర నాయక్, ఉపసర్పంచ్ భూక్య కృష్ణను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అభినందించారు. శుక్రవారం నూతనంగా లక్ష్మీపురం సర్పంచ్ గా ఎన్నికైన భూక్య రవీందర్, ఉపసర్పంచ్ కృష్ణ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ లను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరే విధంగా పనిచేయాలని, గ్రామ మౌలిక వసతులకు గుర్తించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కళ్యాణపు సైదులు , వార్డు సభ్యులు గుగులోతు కుమార్, బానోతు దాలి, ధరమ్ సోత్ రవికుమార్, భూక్య లాల్ సింగ్, నెల్లూరు నాగేశ్వరరావు, గుగులోతు కృష్ణ, బానోత్ శంకర్ , గుగులోతు రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగులో నిర్దేశించిన ప్రగతిని సకాలంలో పూర్తి చేయాలి

**• జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**హన్మకొండ,డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయిల్ ఫామ్ విస్తరణ (ఆయిల్ పామ్ సాగు) పథకంను జిల్లాలో సకాలంలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన 4250 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన మరియు వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పూర్తి చేయాలని సూచించారు.రైతులను గుర్తించి ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలపై అవగాహన కల్పించి సాగుకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారి తమకు నిర్దేశించిన 35 ఎకరాల లక్ష్యాన్ని సాధించాలన్నారు.మండలాల వారిగా అవగాహన సదస్సులు నిర్వహించి ఆయిల్ ఫామ్ సాగు లాభాలను రైతులకు వివరించి, సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు మొబైల్ యాప్ ద్వారా యూరియా సాగు దారులకు సకాలంలో ఎరువులు అందేలా చూడటం, ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని తగ్గించడం కోసం తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 22 నుండి మొబైల్ యాప్ ద్వారా ఎరువుల




పంపిణీ చేయాలని నిర్ణయించినదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పట్టాదారు పాస్ బుక్ హోల్డర్లు తమ పట్టాదారు పాస్ బుక్ నంబర్‌తో నేరుగా లాగిన్ అవ్వవచ్చని, పట్టా లేని రైతులు ఆధార్ కార్డు ద్వారా రిజిస్టర్ అవ్వాలని, వీరు ఎరువులు తీసుకునేటప్పుడు ఆధార్ కార్డును తప్పనిసరిగా చూపించాలని, కౌలు రైతులు భూ యజమాని యొక్క పట్టాదారు పాస్ బుక్ (పి పి బి) నంబర్ ను నమోదు చేసి యజమాని మొబైల్ నంబర్‌కు వచ్చే ఓ టీ పి ద్వారా ధృవీకరణ పూర్తి చేసుకున్న తరువాత తమ ఆధార్ నంబర్, పేరు, తండ్రి పేరు నమోదు చేయాలని తమ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓ టీ పి ని వెరిఫై చేసిన తరువాత యూరియా బ్యాగ్స్ బుకింగ్ చేసుకోవాలన్నారు.సాగు విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు విడతల్లో తీసుకోవాలని 0-1 ఎకరం వరకు మొత్తం బస్తాలను 1



వాయిదా లో తీసుకోవాలని, 1-5 ఎకరాల వరకు ఎరువులను 2 వాయిదాల్లో తీసుకోవాలని, 5-20 ఎకరాల వరకు ఎరువులను 3 వాయిదాల్లో తీసుకోవాలని, 20 ఎకరాల కంటే ఎక్కువ ఉంటే 4 వాయిదాల్లో తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు రెకమెండ్ చేసిన ఎరువులు కాగా, సాగు చేస్తున్న పంట విస్తీర్ణం ఆధారంగా మీకు గరిష్టంగా ఎన్ని బస్తాలు లభిస్తాయో (ఎలిజబుల్ బ్యాగ్స్ యాప్ స్వయంగా లెక్కిస్తుందని తెలిపారు.ఒక విడత ఎరువులు తీసుకున్న తర్వాత, తదుపరి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఖచ్చితంగా 15 రోజుల వ్యవధి ఉండాలని యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న 24 గంటల లోపు సంబంధిత డీలర్ వద్దకు వెళ్లి ఎరువులు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ బుకింగ్ రద్దవుతుందని తెలియజేసారు. యూరియా బుక్ చేసుకున్న రైతులు జిల్లా లో ఎ ఎరువులు దుకాణం లో ఐనా యూరియా బస్తాలు కొనుగోలు చేయ వచ్చునని ఆన్నారు. ఈ నేపథ్యంలో మండల మరియు క్లస్టర్ స్థాయి వ్యవసాయ అధికారులకు యాప్ వినియోగంపై అవగాహన మరియు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస్ రావు, ఆయిల్ పామ్ కంపెనీ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ, వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విర్రవీగుతున్న ప్రభుత్వానికి గుణపాఠం

**సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర**

**తల్లాడ, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణ కేంద్రంలో నారాయణపురం బి.ఆర్. యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శాలువలతో వారిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక పాలనతో విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పేందుకు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ సర్పంచ్ ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని అందించిన సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలనీ అన్నారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి వేధింపులు ఎదురైనా మీకు అండగా నిలిచి పోరాడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను అని అన్నారు. సర్పంచ్ ఎన్నికలతోనే కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందనీ రానున్న జడ్పీటిసి ఎంపిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి తప్పక ఓటమి ఎదురుకానుందనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి అఖండ






విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి, ప్రజలు మా పై పెట్టిన నమ్మకానికి తగినట్టుగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచుల పనితీరు ఉంటుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పెరిక నాగేశ్వర రావు,(చిన్నబ్బాయి) గొడ్ల ప్రభాకర్, కోసూరి ధనలక్ష్మి, కోడూరు ఉమాదేవి, నల్లగొర్ల రాధ, వనిగండ్ల మాధవ రావు, మాజీ




ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం వీర మోహన్ రెడ్డి, టీడీపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు, టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, నాయకులు కేతినేని చలపతిరావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, మొక్క కృష్ణార్జున్, కర్నాటి లక్ష్మారెడ్డి, ముఖర దోనేష్, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, పెరిక శ్రీలేఖ, గుంటుపల్లి కుమారి, ఎనీక వెంకట్ లక్ష్మి, షేక్ కమల్, సంగాసాని శ్రీను, శీలం శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి







## సర్పంచులను అభినందించిన సండ్ర

**కల్లూరు, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీటీసీలుతో పాటు మున్సిపల్ కార్యాలయం పై గులాబీ జెండా ఎగరవేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడిన మొక్కవోని దీక్షతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మండలంలో ఎక్కువ గ్రామాల్లో గెలిపించారాని, బెదిరింపులకు భయపడకుండా బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకై కార్యకర్తలు విశేషమైన కృషి చేశారని ,నూతన సర్పంచుల అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో డి. ఎన్. పి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచుల అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర ముఖ్యఅతిథిగా పాల్గొని నూతనంగా ఎన్నికైన వెన్నవల్లి, మర్లపాడు, పోచవరం,తాళ్లూరు వెంకటాపురం, చెన్నూరు, ఎర్ర బోయినపల్లి, లింగాల ,యజ్ఞ నారాయణపురం,పాయపూర్,చంద్రుపట్ల, ముగ్గు వెంకటాపురం, గోకవరం సర్పంచులను,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 17న జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలోని అత్యధిక స్థానాలు గెలుపొందిన మండలం గా కల్లూరు అని అన్నారు. అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడిన కూడా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భయపడకుండా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించారని అన్నారు. అధికార పార్టీ నాయకులు అన్ని వ్యవస్థలను కంట్రోల్ లో ఉంచుకున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించలేకపోయారని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పోయిందన్నారు. కల్లూరు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు గాను 12 పంచాయితీల్లో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా నియోజకవర్గంలో సుమారు 40 శాతం మేర బిఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని అన్నారు.నిప్పు తొక్కిన కోతిలా సత్తుపల్లి ఎమ్మెల్యే పక్కన ఉన్న నాయకుడు రెచ్చిపోయారాని అన్నారు . ఇళు రావు, రేషన్ కార్డులు రావు అంటూ ప్రజలను బెదిరించారని ఇదేనా రాజకీయం అంటూ ప్రశ్నించారు. రాయలసీమ ఫ్యాక్షన్‌ను తలపించే విధంగా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అందరికీ సేవలు అందించిందని, ప్రచార రథం ఎక్కి తమ అభ్యర్థి గెలిస్తేనే సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పిన వారు, ఎన్నికల అనంతరం గెలిచిన అభ్యర్థులను కూడా తమవాళ్లేనని చెప్పుకునే స్థాయికి దిగజారారని విమర్శించారు. కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రణాళికను ఇప్పటి నుంచే ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. కల్లూరులో నూతనంగా నిర్మించి, నిర్మాణం పూర్తయిన 50 పడకల ఆసుపత్రి ప్రారంభించే పరిస్థితి లేదని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ శ్రేణులు మొక్కవోని దీక్షతో పనిచేశారని సండ్ర కార్యకర్తలను ప్రశంసించారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు రాజకీయాలు వీడి ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకోవాలని ప్రత్యర్థులకు సూచించారు.మాజీ జెడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్, లక్కినేని రఘు, మేకల కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, కల్లూరు సొసైటీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు, నాయకులు దేవరపల్లి నాగప్రసాద్, దేవరపల్లి భాస్కరరావు , పెదబోయిన మల్లేశ్వర రావు, ఉప్పు సుబ్బారావు, కాటమనేని వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోని మర్యాదపూర్వకంగా కలిసిన పేరువంచ సర్పంచ్



**కల్లూరు, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల పరిధిలో పేరువంచ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నిక కాబడిన కీసర నిర్మల మోహన్ రెడ్డి దంపతులు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి చంద్రశేఖర్ ను మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సర్పంచ్ దంపతులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, గ్రామ సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొర్లగూడెం సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోపాలరావు, వార్డు సభ్యులు బన్నీ , వంశీ, గ్రామస్తులు పాశం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠు వ్యాది నిర్మూలనె లక్ష్యం

### ఇంటింటా సర్వే

### లక్షనాలు ఉన్న వారికి బహుళ ఓషధ చికిత్స అందేలా కార్యాచరణ



**తొర్రూరు ప్రతినిధి ,డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లాశుక్రవారం నుండి తొర్రూరు డివిజన్ పరిధిలోని (5) ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిదిలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా సర్వే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలలో భాగంగా కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రతీ సంవత్సరం (6)ఆరు నెలలకు ఒకసారి ఇంటింట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎల్సిడిసి లెప్రసీ కేసు ఢిటెక్షను సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే 18డిసెంబర్ నుండి 31 డిసెంబర్ వరకు సర్వే జరుగుతుందని, సర్వే కోసం తొర్రూరు పరిధిలో 81 మంది ఆశా వర్కర్లు, 22 మంది సూపర్ వైజర్ లు, ఒక నోడల్ పర్సన్లు సర్వే నిర్వహి స్తున్నారు. ప్రస్తుతం తొర్రూరు డివిజన్ పరిధిలో కుష్టు వ్యాధిబారిన పడిన 27 మందికి చికిత్స అందిస్తున్నాము.యూపీహెచ్ సి తొర్రూరు పరిధిలో మాత్రము 7 గురికి చికిత్స పొందుతున్నారు. వ్యాధి లక్షణాలు: చర్మము పైన స్పర్శ లేని రాగి రంగు, ఎరుపు, గోదుమ వర్ణము, గల మచ్చలు. మెరిసే జిడ్డుగల చర్మం, కను బొమ్మలు రాలి పోవడం,చేతులు కాళ్ల కు బొబ్బలు రావడం, చేతి వెళ్లు వంకర పోవడం, చల్లని, వేడి వస్తువులను గుర్తించక పోవడం,ముక్కు దిబ్బడ, ముక్కు నుండి రక్తం కారడం, వంటి లక్షణాలు కనిపిస్తాయి. వ్యాది రావడానికి గల కారణాలు:ఇది ఒక మైక్రో బాక్టీరియా..లెప్రీ అనే ఒక సూక్ష్మ క్రిమి వలన కలిగే వ్యాధి. ఇది ఒకరి నుండి ఒకరికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఇది వంశ పారంపర్యంగా వచ్చే వ్యాది కాదు. ఇది సామాన్య మైన అంటూ వ్యాది. ప్రజలు సహకరించాలి: కుష్టు వ్యాది నిర్మూలన కోసం ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రజలు సహకరించాలని, మచ్చలు ఉన్న వారిని సమీపంలోని ఆరోగ్య కేంద్రంలో చూపించి చికిత్స అందించడం జరుగుతుందని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తెలిపారు.


# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

### బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ప్రమాదాల నివారణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ (డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ- డీ.ఆర్.ఎస్.సీ) సమావేశం




**హన్మకొండ, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రోడ్డు ప్రమాదాల నివారణ కు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారుల ను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం (డిస్ట్రిక్ రోడ్ సేఫ్టీ కమిటీ– డి ఆర్ ఎస్ సి ) నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో సంవత్సరం నుండి తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు, ప్రమాదాల నివారణకు సైన్ బోర్డులు ఏర్పాటు చేశారా, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలు, ఎన్ హెచ్ హైవే పై ఎన్ని పెట్రోలింగ్ వెహికల్స్ అందుబాటులో ఉన్నాయి, ఇప్పటివరకు ఎన్ని ఓవర్ లోడ్ వాహనాలపై కేసులు నమోదు చేశారు, ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ చేస్తున్నారా, తదితర రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న హసన్ పర్తి, ఇతర ప్రాంతాలు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ ను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్, విద్యుత్ దీపాలు, తదితర ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రమాద స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాల ను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలల బస్సులు రోడ్డు భద్రత ప్రమాణాలు కలిగి ఉన్నాయా లేదా అని రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేయాలన్నారు. వాహనాల ఓవర్ లోడ్, పాఠశాలల బస్సుల తనిఖీల నివేదికను అంద జేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. మేడారం జాతర సమీపిస్తున్న దృష్ట్యా రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని, నగర పరిధిలోనూ మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల పై పశువులు సంచరించ కుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణం, రోడ్డు భద్రత ఏర్పాట్ల గురించి ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జాతీయ రహదారుల గురించి ఎన్ హెచ్ ఎ ఐ మేనేజర్ లింగయ్య వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య, ఎంవిఐ రమేష్ రాథోడ్, ఆర్టీసీ డిఎం ధరం సింగ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అద్భుతమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఇచ్చేది యోగ..

### డిసెంబర్ 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం

### ఖమ్మం జిల్లా పరిషత్ లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యాన దినోత్సవ కార్యక్రమం

### ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉచితమైన ధ్యానం, యోగా ద్వారా అద్భుతమైన ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవచ్చని ఖమ్మం యోగ ధ్యాన సమాఖ్య కన్వీనర్ వంజాకు లక్ష్మీనారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ధ్యాన దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటామన్నారు. అందులో భాగంగానే ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ధ్యానం, యోగ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆహ్వానించినట్లు తెలిపారు. అతి చిన్న పగలు, అతి పెద్ద రాత్రి కలిగిన రోజు డిసెంబర్ 21 అన్నారు. ఈ ప్రకృతి మార్పు మనకు అంతర్ముఖత, ఆత్మపరిశీలన, సమతుల్యత అనే విలువలను గుర్తు చేస్తుందన్నారు. ధ్యానం అనేది వేల సంవత్సరాల నాటి ప్రాచీన సాధన అని, ఇది మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఆలోచనలకు స్పష్టతనిస్తూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మనుషులు ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటతో బాధపడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ధ్యానం మనకు మనస్సు ప్రశాంతత, భావోద్వేగ నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అందిస్తుందన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకుని ప్రజల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం, ధ్యాన ప్రాముఖ్యతను విస్తృతంగా చాటి చెప్పడ మన్నారు. ధ్యానం ఏ మతానికి, కులానికి, దేశానికి పరిమితం కాదని, ఇది సర్వమానవీయ సాధన అన్నారు. ప్రతిరోజూ కొద్ది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మన ఆలోచనలు శుద్ధమవుతాయి, జీవితం పట్ల దృష్టికోణం మారుతుందన్నారు.డిసెంబర్ 21న అనేక సంస్థలు, ఆశ్రమాలు, విద్యాసంస్థలు ధ్యాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహిస్తాయన్నారు. వ్యక్తిగత శాంతి ద్వారా కుటుంబ శాంతి, సమాజ శాంతి, చివరకు ప్రపంచ శాంతి సాధ్యమవుతుందనే సందేశాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. నిజమైన శాంతి బయట కాదు – మన అంతరంగంలోనే ఉందన్నారు. ధ్యానం మనకు ఆ అంతరంగ శాంతిని చేరువ చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని జీవన భాగంగా మార్చుకుంటే ఆరోగ్యవంతమైన, శాంతియుతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాబు నాయక్, కో–కన్వీనర్, పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ డైరెక్టర్ కాశిన ఆనంద్ ప్రసాద్, గురుదక్షిణ ఫౌండేషన్ సీతారాములు, రామచంద్ర మిషన్ వరలక్ష్మి, బ్రహ్మకుమారి రమాదేవి, గోదాదేవి పిరమిడ్ నిర్వాహకులు జంజీరాల వెంకట రాములు, పతాంజలి యోగ సెంటర్ కొదుమూరు సురేష్, సర్దార్ పటేల్ స్టేడియం మెడిటేషన్ సెంటర్ నిర్వాహకులు చావ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# పేరుక సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



**వరంగల్,డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పుష్య అమావాస్య సందర్భంగా పోర్టు రోడ్ శివశక్తి వినాయక మందిరం దగ్గర మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేరుక సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సామాజిక న్యాయ వేదిక వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం రోజున గుడి ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరుక సంఘం జిల్లా ముఖ్యులు చింతం యాదగిరి, హేమా, వినోద్, వసంత, వివేక్, లలిత, రాజ్యం చిన్నోజు దేవేందర్ గండి నాగరాజు, బొల్లం భరత్, పొన్నం అంజనేయులు తది తరులు పాల్గొన్నారు.

# కరాటే గిన్నిస్ వరల్డ్ రికార్డు కొట్టిన అసియా

**- మైనారిటీ గురుకుల విద్యార్థిని అసియాకు మంత్రి సురేఖ అభినందన**



**వరంగల్,డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థిని మహమ్మద్ అసియా ఇటీవల చెన్నైలో జరిగిన కరాటే పోటీలో గిన్నిస్ రికార్డు సొంతం చేసుకున్న విషయం తెలియడంతో... రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, తన పర్యటనలో భాగంగా శుక్రవారం సదరు హన్మకొండ మైనారిటీ విద్యా సంస్థకు వెళ్ళి అసియాను అభినందించారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని అసియా, మంత్రి సురేఖకు చూపించి వివరాలు తెలిపారు. తమిళనాడులోని చెన్నై అక్టోబర్? 5వ తారీఖున జరిగిన కరాటే పోటీ ప్రదర్శనలో సుమారు మూడు వేల మంది కరాటే ఛాంపియన్లతో 17 మంది సమన్వయకర్తల మధ్య కేవలం 863 మంది మాత్రమే క్వాలిఫై అయినట్టు తెలిపారు. అయితే, తెలంగాణకు సంబంధించిన అసియా మైనారిటీ గురుకుల విద్యా సంస్థలో చదువుతుండటం విశేశమని మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరింత శిఖరాలకు వెళ్లాలని ఆశీర్వదించారు. అందుకోసం ఏమైనా ఇబ్బందులు ఉంటే తమను సంప్రదించాలని మంత్రి సురేఖ ఆమెకు సూచించారు.

# మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగపర్చుకోండి..!






**మహబూబాబాద్, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పోరిక బలరాం నాయక్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 21న మహబూబాబాద్ లోని యశోద గార్డెన్స్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఉచిత మెగా వైద్య శిబిరంను మహబూబాబాద్ నియోజ కవర్గ ప్రజలు, మహబూ బాబాద్ జిల్లా ప్రజలు, సద్వినియోగ పరచుకోవాలని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పీఆర్ఓ షేక్ ముజ్జు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావ్యతిరేక పాలనతో మోడీకి గుణపాఠం తప్పదు

**● ఉపాధిహామీ చట్టంపై మోడీ సర్కార్ కుట్ర ● పేద కూలీల నోటికాడ కూడును లాగేస్తున్న కేంద్ర ప్రభుత్వం..? ● మోడీ ప్రభుత్వం రైతు, పేదల చట్టాలను తొలగించి పాపం మూటగట్టుకుంటుంది ● దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజావ్యతిరేక పాలనతో వచ్చే ఎన్నికల్లో మోడీకి గుణపాఠం తప్పదని దళిత హక్కుల పోరాట సమితి (డి.హెచ్.పి.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద వెంకటేశ్వర్లు అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ సరికొత్త కుట్రతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం.జి.యన్.ఆర్.ఇ.జి.ఎస్) స్థానంలో మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ బిల్లు - 2025 (వి.బి.జి.ఆర్.ఏ.ఎం.జి) ద్వారా గ్రామీణ పేద, మధ్యతరగతి కూలీల కడుపులు కొట్టాలని మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా యోచిస్తుందని, బిజెపి ప్రభుత్వం అటువంటి బిల్లును తక్షణమే రద్దుచేయాలని మంద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంద వెంకటేశ్వర్లు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేసే హక్కుల ఉద్దేశ్యంతో ఎం.ఎన్.ఆర్.ఇ.జి.ఎ చట్టం సాధించబడిందని అన్నారు. ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం పన్నెండు ఏళ్ల పాలన ఈచట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని తీవ్రంగా విమర్శించారు. అధికారం తన చేతిలో ఉందని మోడీ తన దుర్మార్గపు పాలనతో అనేక చట్టాలను రద్దు చేస్తూ బిల్లుల రూపంలో తెస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా దేశ ప్రజలకు మోడీ గుదిబండగా తయారైండని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ చాలవన్నట్టు ఇప్పుడు కార్మికులు, వ్యవసాయ కూలీలకు అన్యాయం చేయడానికి రాజ్యాంగబద్ధంగా ఉన్న చట్టాలన్నింటిని బిజెపి ప్రభుత్వం కుట్రతో తొలగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేవలం గాంధీ పేరు ఉండడాన్ని మార్చడమే కాకుండా, చట్టాన్ని పథకంగా మార్చే కుట్ర చేస్తున్నారని వాపోయారు. గతంలో నూటికి నూరు శాతం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ తో నడిపించే ఈ చట్టాన్ని ఇప్పుడు కేంద్రం 60 శాతం రాష్ట్రాలు 40 శాతం బడ్జెట్ కేటాయించాలనే నిబంధన ఈ బిల్లులో ఉందన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర భారం పడుతుందన్నారు. పని గ్యారంటీ హామీతో కూడిన ఉపాధిని 100రోజుల పని దినాల నుండి 125 రోజులకు పెంచుతామన్న మాటలు నీటి మూటలుగా మారాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ కూలీలకు కేవలం 30 నుంచి 50 దినాలు మాత్రమే కల్పించి చట్టాన్నీ నీరుగార్చారని, బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించారని దుయ్యబట్టారు. ఆర్ఎస్ఎస్, బిజెపి సైద్ధాంతిక పునాది నుండి మహాత్మాగాంధీ పేరును తొలగిస్తూ చేసిన చర్య శోచనీయం అన్నారు. నాడు స్వాతంత్ర ఉద్యమానికి ద్రోహం చేసిన విధంగానే నేడు బీజేపీ విధానం ఉందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తూ కూలీలకు 200 పని దినాలు కల్పిస్తూ, కనీస వేతన చట్టాన్ని పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 29 కార్మిక



చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడులు తెచ్చిన విధంగా ప్రభుత్వం నేడు ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ పథకంగా మారుస్తుందన్నారు. ఈ విధానాన్ని పౌర సమాజం తీవ్రంగా ఖండించాలని కోరారు. గ్రామీణ ప్రాంత పేద, మధ్యతరగతి, రైతు వ్యవసాయ కూలీలకు గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్రం ప్రభుత్వాన్ని మంద వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# 'యశోద'లో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ విజయవంతం

**- క్యాన్సర్‌కు చికిత్స ఉంది, జీవనకాలం పొడిగించవచ్చు**

**- అందుబాటులో రొమ్ము పునఃనిర్మాణం వంటి అరుదైన శస్త్ర చికిత్సలు**

**- సీనియర్ సర్జికల్ ఆంకాలజీ అండ్ అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మార్ద**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యశోద హాస్పిటల్ సోమాజిగూడ, హైదరాబాద్ నందు అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ, రొమ్ము పునః నిర్మాణం వంటి అరుదైన శస్త్ర చికిత్సలు, ఎటువంటి క్యాన్సర్ వ్యాధికైనా చికిత్స ఉందని, భయపడాల్సిన అవసరంలేదని యశోద హాస్పిటల్ సీనియర్ సర్జికల్ ఆంకాలజీ అండ్ అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మార్ద అన్నారు. ఖమ్మం నగరంలోని యశోద హాస్పిటల్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ సర్జికల్ ఆంకాలజీ అండ్ అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జన్ డాక్టర్ సచిన్ మార్ద (యశోద హాస్పిటల్ సోమాజిగూడ) మాట్లాడుతూ.. ఖమ్మం పోలిశెట్టిగూడెం ప్రాంతానికి చెందిన రమేష్, వయసు 44 సంవత్సరాలు. గొంతు నొప్పితో మాట్లాడలేకపోవడం, మింగ లేకపోవడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో యశోద హాస్పిటల్ ను సంప్రదించగా ప్రొవాక్స్ ప్రాస్టసిస్ ద్వారా పరీక్షించగా పేషెంట్



రమేష్ కు గొంతు దగ్గర పెద్ద ట్యూమర్ వచ్చిందని దానిని స్వరపేటిక క్యాన్సర్ గా నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు. ఇలాంటివి ప్రపంచంలో అరుదుగా వస్తాయని అన్నారు. వీటికి అరుదైన శస్త్రచికిత్స అందించవచ్చని తెలిపారు. కొత్త టెక్నాలజీని ఉపయోగించి కృత్రిమ స్వర పేటికను తయారు చేయవచ్చు. దానిని గొంతు స్వర పేటిక దగ్గర ఒక హొలు పెట్టి దాని ద్వారా ఈ కృత్రిమ స్వరపేటికను పంపించి ఇంపోర్టెడ్ తో సర్జరీ చేయడంవల్ల స్వరం వస్తుందన్నారు. ఆ తర్వాత తినవచ్చు, మాట్లాడవచ్చన్నారు. ఇది ఒక మిరాకిల్ గా భావించవచ్చన్నారు. చెడు అలవాటులకు దూరంగా ఉండాలన్నారు. క్యాన్సర్ కి చికిత్స ఉంది జీవనకాలం పొడిగించవచ్చు అని అన్నారు. గతంలో కోదాడ వాసి సతీష్ అనే పేషెంట్ కు నాలుక దగ్గర క్యాన్సర్ వచ్చింది, అతనికి నాలుగు సంవత్సరాల క్రితం నాలుక భాగం దగ్గర సర్జరీ సమయంలో అనవసరమైన బాగాన్ని తొలగించి కొత్త ప్లాస్టిక్ సర్జరీ



ద్వారా అతికించడం జరిగిందన్నారు. ఇంకా రేడియేషన్ కూడా అయింది. అతను తినడం మాట్లాడడం చాలా బాగా చేయగలుగుతున్నారన్నారు. యశోద హాస్పిటల్ లో రొమ్ము పునర్నిర్మాణం (పునః నిర్మాణం), రోబోటిక్స్, రేడియేషన్ థెరపీ, ఐఎంఆర్ఐ, ఎంఆర్ ఎల్ఐఎన్ఏసి థెరపీ, ఐజిఆర్ఐ, మెడికల్ అంకాలజీ, కీయో థెరపీ లాంటివి అత్యుత్తమ అరుదైన శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్ అవగాహన కొరకు వియామ్ అన్ స్టాపబుల్ టుగెదర్ వికెన్ అనే బుక్ ను ప్రింట్ చేయడం జరిగిందని, దీనిలో పేషెంట్ మోటివేషన్ స్టోరీలు, జనరల్ అవేర్ నెస్, ముందు జాగ్రత్తలు, న్యూట్రిషన్, వివిధ రకాల పేషెంట్లకు ఉపయోగపడే విషయాలను రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ బుక్ ను పేషెంట్ ఫ్యామిలీకి అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ శ్రీధర్ రావు, బాలక్రిష్ణ, పేషెంట్ భార్య పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు



**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాకబండ యందు 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం పట్టిష్ట చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఖమ్మం పట్టణం పాకబండ దగ్గర నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. అంతరాయంలేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2.5 కోట్ల నిధులతో ఖమ్మం పట్టణంలో పాకబండ వద్ద నూతనంగా 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టిందని, దీని ద్వారా చెరువు బజార్, హౌసింగ్ బోర్డ్, అల్లిపురం క్రాస్ రోడ్ ఐటి హబ్ ఏరియా, రామచంద్రయ్య నగర్, అబ్దుల్ కలాం నగర్, పార్శి బంధం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మెరుగు అవుతుందని అన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసుకోవాలని, ప్రజాప్రతినిధులు స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మనం చేసే పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఖమ్మం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, ప్రతి ఒక్క రూపాయి పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్.ఇ శ్రీనివాసచారి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, పలు శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 2 రోజుల పాటు చేనేత వస్త్రముల ఎగ్జిబిషన్ అండ్ సేల్స్

**డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు**

**ఇక్కత్ సిల్క్ చీరలపై 40 శాతం, ఇతర అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం తగ్గింపు**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**

ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 20, 21 తేదీలలో రెండు రోజులపాటు టిఎన్జిఓ యూనియన్ భవన్ నందు చేనేత వస్త్రముల ఎగ్జిబిషన్ సేల్స్ ఏర్పాటు చేశామని డివిజనల్ మార్కెటింగ్ అధికారి బొట్టు వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 20, 21 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు టిఎన్జిఓ యూనియన్ భవన్ నందు చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ సేల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ వద్ద అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం, ఇక్కత్ సిల్క్ చీరల పై 40 శాతం తగ్గింపు ఉంటుందని అన్నారు.

ఎగ్జిబిషన్ వద్ద నారాయణపేట పీతాంబరి, గద్వాల, రామప్పా సిల్క్, పోచంపల్లి, గొల్లభామ, టస్కర్ పట్టు, ఆర్మూరు పట్టు, వెంకటగిరి, ధర్మవరం పట్టు,

గుంటూరు జరీ చీరెలు, ఫ్యాన్సీ కాటన్ చీరలు, బెడ్ షీట్స్, కార్పెట్లు, లుంగీలు మొదలగు లభిస్తాయని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**- రోప్ వే నిర్మాణ పనులు నాణ్యతతో డిసెంబర్ 2026 నాటికి పూర్తి**


**- నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి**

**- మంచుకొండ క్రింద 29 చెరువులు నింపే పనులను మార్చి 2026 నాటికి పూర్తి**

**- సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులపై ప్రత్యేక దృష్టి**

**- ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :**నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు షెడ్యూల్ ప్రకారం నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సమీక్షించారు. ఖిల్లా రోప్ వే, సింథటిక్ ట్రాక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, శిల్పారామం, క్రికెట్ స్టేడియం, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్, సమీకృత మార్కెట్, మంచుకొండ ఎత్తిపోతల పథకం, హరిత హెూటల్, టిటిడి స్కూల్, స్వామి నారాయణ గురుకుల స్కూల్, సీతారామ ఎత్తిపోతల పథకం, వెలుగు మట్ల అర్బన్ పార్క్ పనులపై మంత్రి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గత అనుభవాలకు భిన్నంగా ప్రశాంత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో మ్యానువల్ గా చేసే అభివృద్ధి పనులను నరేగా క్రింద బుక్ చేయాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు గ్రామాలలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి నరేగా ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు కలెక్టర్ కు పంపాలని అన్నారు. అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నది జలాలను సంపూర్ణంగా వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసుకుంటే ట్రిబ్యునల్ ద్వారా నీటి కేటాయింపులు అధికంగా జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నీటి ఇబ్బందులు వస్తే సీతారామఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నీటి సరఫరా చేయగలమని, దానికి సంబంధించిన అనుమతులు సాధించేలా ఫాలో అప్ చేయాలని అన్నారు. సత్తుపల్లి ట్రంకు, 4వ పంప్ హౌస్, పాలేరు టన్నెల్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు ప్రస్తుతానికి 20 శాతం పని జరిగిందని, రోప్ వే లో వాడే మేటిరియల్ తయారీ దశలో ప్రతి అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించాలని మంత్రి తెలిపారు. సెప్టెంబర్ 2025 లో భూమి అప్పగించినందున 15 నెలలో అగ్రిమెంట్ ప్రకారం డిసెంబర్ 2026 వరకు పనులు పూర్తి కావాలని అన్నారు. శిల్పారామం నిర్మాణానికి 5 ఎకరాల 2 గుంటల భూమి కేటాయించామని అన్నారు. పార్క్ స్థలంలో 22 గుంటల భూమి గేట్ ఏర్పాటు అవసరం ఉందని, దీనికి ప్రత్యామ్నాయ భూ కేటాయింపు అవకాశాలు పరిశీలించాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు, డివైడర్ లో ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. క్రికెట్ స్టేడియం డిపిఆర్ తయారు చేసేలా చర్యలు చేపట్టాలని, 2 తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్టేడియం మన దగ్గర నిర్మించాలని అన్నారు. 15 స్లాబ్ లతో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులలో 10 స్లాబ్ లు పూర్తి చేశామని, పెండింగ్ 5 స్లాబ్ లు, 4 లైన్ల రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని, జూన్ 2026 నాటికి కేబుల్ బ్రిడ్జి ను ప్రజల వినియోగంలోకి తీసుకొని రావాలని మంత్రి ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు జిల్లా కలెక్టర్ కు అప్ డేట్ చేయాలని మంత్రి సూచించారు. వైద్య కళాశాల నిర్మాణ పనులు 3 బ్లాక్ లలో, గర్ల్స్ హాస్టల్, ప్రిన్సిపాల్ భవనం, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులు సమాంతరంగా చేపట్టాలని, వీటిని జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. 49 శాతం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, నాగార్జున సాగర్ కాల్వ నుంచి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వరకు ప్రాధాన్యత ప్రకారం మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం క్రింద 66 కోట్లతో మంజూరు చేసిన పనులు ఎటువంటి గ్యాప్స్ లేకుండా మార్చి 2026 నాటికి 29 చెరువులు నింపే పనులు పూర్తి కావాలని అన్నారు. మంచుకొండ రెండవ విడత క్రింద మరో 17 చెరువులు నింపే ప్రతిపాదనలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఎన్.ఎస్.పి భూముల బదలాయింపు, డ్రైయిన్ నిర్మాణ డిజైన్ ఆమోదం పనులు రాబోయే కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించేలా చూడాలని నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డిని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణిలో విజ్ఞప్తి చేశారు. పాలేరు లింకు కెనాల్ కు నీరు వచ్చే విధంగా సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13,14, 15,16 పనులు జరగాలని అన్నారు. జూలూరుపాడు టన్నెల్ టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభించి 9 నెలలో పూర్తి చేయాలని, అదే సమయంలో ప్యాకేజీ 16 పాలేరు లింక్ కెనాల్ పెండింగ్ 4 కిమి పనులు, ప్యాకేజీ 13, 14 అటవీ క్లియరెన్స్ సాధించి ఆ పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం 101 కిలో మీటర్ల వరకు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. కోట్ల రూపాయలు సీతారాం ఎత్తిపోతల పథకం క్రింద ఖర్చు చేశామని, డబ్బులు వృధా కాకుండా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో మార్కెట్ చుట్టూ 4 లైన్ రోడ్డు ఉండాలని, మార్కెట్ యార్డులో విస్తరణ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని, షెడ్డుల నిర్మాణం ఒకటి తర్వాత ఒకటి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మార్కెట్ చుట్టు ఆక్రమణలను తొలగించి ప్రజలకు పరిహారం అందేలా చూడాలని అన్నారు. అకాల వర్షం కురిసిన మిర్చి బస్తాలు తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రఘునాధపాలెంలో చేపట్టిన స్వామి నారాయణ విద్యాసంస్థలు షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని మంత్రి కోరారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు తీసుకోవాలని అన్నారు. పార్క్ భూమి అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, భూములకు ఫెన్సింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖిల్లా రోప్ వే నిర్మాణం పనులను నాణ్యత తో పూర్తి చేయాలని, పర్యాటక ప్రాంతంగా రోజుకు కొన్ని వేల మంది ఖిల్లాను సందర్శిస్తారని, కేబుల్ స్ట్రెంత్, బేస్మెంట్ దృఢంగా ఉండాలని, పనులను థర్డ్ పార్టీతో ఆడిట్ చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి బిల్లులు సమర్పించిన 24 గంటల వ్యవధిలో క్లియర్ చేస్తున్నామని, నిధుల కొరత లేనందున ఏజెన్సీలో నిర్మాణ పనులను నాణ్యతతో షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వైద్య కళాశాల నిర్మాణంలో బాయ్స్ హాస్టల్ కోసం 30 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 3 కోట్లు, ఇతర నిర్మాణాలలో ఉన్న కొన్ని మార్పుల కోసం మంజూరు ప్రతిపాదనలు పంపామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఉలవల కనకారావు మృతి బాధాకరం

**● దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన 'తోట'**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 48 డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ ప్రాంత స్థిర నివాసితుడు ఉలవల కనకారావు (45) శుక్రవారం ఉదయం మృతి చెందారు. వారి మృతి వార్త తెలిసిన వెంటనే డివిజన్ మాజీ కార్పొరేటర్, జిల్లా బిఆర్ఎస్ నాయకులుగా తోట రామారావు వారి ఇంటికి వెళ్లి కుటుంబ పోషణక అందించే దిక్కును కోల్పోయామని ఆ భార్య, పిల్లలు రోదిస్తున్న విషాదకరమైన సంఘటన చూసి చలించి కన్నీటితో వారిని ఓదార్చారు. ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కలిపించారు. మా కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని ఓదారుస్తూ.. ధైర్యాన్నిచ్చిమృతుని పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. తదనంతరం ఆ కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో దహన సంస్కరణ నిమిత్తం తక్షణంగా రూ. 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో తోట రమేష్, వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్, రావుల నరసింహారావు గుత్తి యాదయ్య, ఆర్టీసీ బాబు, నాంచారయ్య, బిఎస్ఎన్ఎల్ వీరస్వామి, నూకారపు వెంకటేశ్వరరావు, రమణ, తోకల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


## సాలార్ చౌక్ వద్ద స్మార్ట్ స్ట్రీట్ లైట్ పోల్‌లో బ్రేకర్ స్విచ్ కవర్ లేని సమస్య... వెంటనే పరిష్కారం కావాలి..




**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని కారా?న గడ్డ ప్రాంతంలోని సాలార్ చౌక్ ప్రాంతంలో ఉంచిన స్మార్ట్ స్ట్రీట్ లైట్ పోల్‌లో బ్రేకర్ స్విచ్‌పై కాప్స్ లేకపోవడం స్థానిక ప్రజల సురక్షితకు సవాలు సృష్టిస్తోంది. రాత్రుల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో బ్రేకర్ స్విచ్ వెంటనే ప్రమాదానికి దారితీస్తున్నట్టు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్మార్ట్ లైటింగ్ వ్యవస్థలో ఉన్న బ్రేకర్ స్విచ్ కవర్ లేకుండానే బయటకు ఉండటం వలన విద్యుత్ షాక్, తగిలే ప్రమాదాలు జరిగే అవకాశాలు వున్నాయి. పిల్లలు, పెద్దలు వాకింగ్ చేస్తున్నవారు, ద్విచక్ర వాహన యాత్రికులు వీటి వల్ల తీవ్ర ప్రమాదానికి గురవుతారని స్థానికులు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులకు మరియు సంబంధిత అధికారులకి విజ్ఞప్తి చేశారు, ఈ బ్రేకర్ స్విచ్ కవర్‌ను తక్షణం మార్చి అలంకరించాలని మరియు ప్రాణాల రక్షణకు సరైన ఏర్పాట్లు చేయాలని. పరిష్కారం లేకపోతే ప్రమాదాలు పెరిగే ఛాన్స్ ఉంది కాబట్టి బాధ్యతాయుత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.






**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గురువారం ఖమ్మం జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్‌గా భాద్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# ఈ నెల 19 నుండి 25వ తేదీ వరకు సుపరిపాలన వారోత్సవాలు

**● అన్ని మండల కార్యాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్క్‌లు ఏర్పాటు: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):**

ఈ నెల 19 నుండి 25 వ తేదీ వరకు సుపరిపాలన వారోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సుపరిపాలన వారోత్సవాలు– గ్రామాల వైపు పరిపాలన కార్యక్రమంలో భాగంగా అన్ని మండల కార్యాలయాల్లో ఫిర్యాదుల స్వీకరణకు స్పెషల్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 19 నుండి 25 వ తేదీ వరకు గుడ్ గవర్నెన్స్ వీక్ – గ్రామాల వైపు పరిపాలన (ప్రశాసన్ గావోం కి ఓర్)ను నిర్వహించనున్న సందర్భంగా శుక్రవారం నుండి జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభమైందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు చేరువ చేయడమే సుపరిపాలన వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అని, ఇందులో భాగంగా కలెక్టరేట్ లో, అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో, మండల కార్యాలయాల్లో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించేందుకు స్పెషల్ డెస్క్ లు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.